నాటిక :

# అసలు మినహా

★

"అమృతపాణి"

(లక్ష్మయ్య ప్రొడక్షన్సు ఆఫీసులో ఒక గది. "తాత" గదంతా అందంగా కనుపించేలాగు అలంకరిస్తూ ఉంటాడు. లక్ష్మయ్య ప్రవేశించి, దిగులుగా చూస్తూ ఒక సోఫాలో కూలబడతాడు.)

లక్ష్మ : తాతా!

తాత : (అతి వినయంగా) బాబూ!

లక్ష్మ : నీ అనుభవంలో పేరు నీ కెప్పుడైనా తగి లారా!

తాత : చిత్తం! తగిలారండి. చాలా మంచివారు, అనుభవం కలవారు.

లక్ష్మ : అలాగా అయితే మరి మన పిక్చరుకు పెట్టుబడి పెడతారంటావా ?

తాత : ఇస్తే పెడతారండి.

లక్ష్మ : అసంగతి నీవు చెప్పాలా ? నచ్చుతుం దంటావా ?

తాత : ఆ సంగతి నా కెలా తెలుస్తుందండీ ! వారు మాత్రం చాలా అనుభవం కలవారు.

లక్ష్మ : ఏమి నష్టటమో, తెచ్చిన డబ్బంతా అయి పోయింది. ఇంక అమ్ముకుందామన్నా పొలం కూడా లేదు. ఇప్పుడాయన కాదన్నాడా చచ్చిందే గొర్రె!

తాత : అలాగేనండి

లక్ష్మ: నీ వొక 'ఎస్' మాస్టరువు. అన్నిటికీ అవు నంటుంటావు. అందులో కొంచెంకాఫీవుంటే యిలా యివ్వు.(తాత కాఫీయిస్తే, లక్ష్మయ్య తాగుతూ) ఆ పొలమమ్మిన డబ్బుతో పాలి కట్టెల వ్యాపారం పెట్టుకున్నా, అసలు చెడ కుండాపదేళ్ళయినాసుఖపడేవాడిని.ఆరునెలల్లో అమాంతం లక్షా యాభైవేల రూపాయలు కర్పూరం కరిగిపోయినట్లు కరిగిపోయినాయి. ఇంక భగవంతుని దయ ఎలా వుంటుందో ? యే యిబ్బందులు రాకుండా సొంతం పిక్చరు పూర్తి అయితే, మా వూరు ఆంజనేయస్వామి వారికి ఆకుపూజ చేయిస్తానని మొక్కు కున్నాను కూడా.

తాత : అయితే యింకేం తప్పకుండా అనుకూల పడుతుందిలెండి!

లక్ష్మ : అంతేకాదు తాతా! దైవజ్ఞులు చెప్పి నందులో కూడా ఈ సంవత్సరం పది లక్ష లయినా యొడ్డిపారేయాలన్నారు. అసలిది మనకు శాహుమహూర్తం. ప్రపంచమంతా చూసుకునే ఆరంభించాను. శైలుకు బయలు దేరే సమయంలో కన్నెపిల్ల ఎదురొచ్చింది. అంతా బాగానే వుంది. మరి ఎలా జరుగు తుందో ! సీసంలో ఉండే గ్రహాలకు శాంతి చేయమని బృహస్పతులవారికి రెండువంద లిచ్చికూడా వచ్చాను.

తాత : అయితే యింకేం! ఇంక ఎంత మాత్రం అధైర్య పడవలసిన అవసరం లేదు. బాబూ!

లక్ష్మ : యింక అధైర్యపడిమాత్రం చేసేది ఏముందిలే.

(ట్రంపెట్‌రావు చరచరా ప్రవేశిస్తాడు)

ట్రంపెట్ : హలో! ప్రొడ్యూసర్ లక్ష్మయ్య గారూ ! గుడ్‌మార్నింగు ! ఇవ్వాళతో మన పంట పండింది. మన కష్టాలు గట్టెక్కినవి. మన పిక్చరుకు ఫైనాన్సు చెయ్యడానికి ది గ్రేటెస్ట్ డిస్ట్రిబ్యూటర్ ఆప్ ఆంధ్ర మిస్టర్ గంగరాజుగారు వస్తున్నారు. ఇంక మనం నిరా టంకంగా పని సాగించవచ్చు.

లక్ష్మ : మనం తీసిన పిక్చరు వారికి నచ్చాలి కదండీ !

ట్రంపెట్ : నచ్చకపోవడ మేమిటి ? ఆ డ్యాన్సు సీక్వెన్సుచూస్తే, చచ్చిపోరుటండీ! ఆ పాటలు వింటే అయిస్ అయిపోరూ ! ఆ గార్డెను సీక్వెన్సులో ఎంత సెక్సుపీలు వుందంటారు ? మీకు అనుభవం లేనందువల్ల అలా అంటు న్నారు కానీ, బాక్సాఫీసుకు కావలసిన లక్షణా లన్నీ హాలీవుడ్ పద్ధతులలో పెట్టేశాను. మన పనితనం చూచి, మన పిక్చరుకుఫైనాన్సు చెయ్యకుండా వారు వెళ్ళితే చేతులారా లక్ష్మిని కాళ్ళతన్నుకోవడమన్నమాట! నే నెరిగినంత టిలో గంగరాజుగారు ఎప్పుడూ అలాంటి వారు కారు.

తాత : ట్రంపెటరావు బాబుగారుండగా మీకు భయమెందుకండీ.

ట్రంపెట్: అడుగదీ! అలా ధైర్యం చెప్పు తాతా! మీరింకా యిలా కూర్చుంటే ఎలా? చక్కగా డ్రస్సు వేసుకుని ఠీవిగా కూర్చుని వారిని రిసీవు చెయ్యాలి. మేమంతా పై ఆట గాళ్ళమే కానీ. అసలు వారు మీరేగా !

లక్ష్మ : వేషంలో ఏముందిలేండీ ! నన్ను చూచి కాదుగా వారు వచ్చేది ?

ట్రంపెట్ : మీరలా అనకండి. హంగులన్నీ బాగా వుండాల్సిందే. హెరాల్డ్ కేవ్‌లో యాభై మందికి హైక్లాసు టిఫిన్లకు ఆర్డరిచ్చి వచ్చాను.లండన్‌కూల్‌డ్రింక్స్‌లో పదిహేనుల కూల్‌డ్రింక్సుకు ఆర్డరు చేశాను. తాతా! గదంతా బాగా శృంగారించు! యెలా వుండాలో తెలుసా? గది అలంకరణకు కూడా మనకొక ఆర్టు డైరెక్టరున్నాడని అనిపించాలి. ఆ! చూడండీ! మిస్ రసికరంజని యింకా రాలేదా? తక్షణం డ్రస్‌చేసుకు రమ్మని ఫోనులో చెప్పే వచ్చేశాను. ఎంచేత చెప్మా, ఇంతవరకు రాక పోవటం ? (టైము చూచి),ఇంక వారు రావ డానికి అరగంట టైము మాత్రమే వుంది. (చిరాకుగా) ఏది తాతా ! ఆ సిగరెట్టుడబ్బా యిలా యివ్వు. (సిగరెట్టు కాలుస్తూ) ఆ కవిగారు కూడా యింకా రాలేదే! అంతా ఇండియన్ మెంటాలిటీ.

(ఒంటరు కారు ఆగిన చప్పుడు. ఫ్యాషనుగా తయారైన రసికరంజని ప్రవేశిస్తుంది.)

రసిక : హలో! డైరెక్టర్! గుడ్‌మారింగు! అర్జం టుగా రమ్మని అరడజనుసార్లు చెప్పారు దేనికిటి విషయం ?

ట్రంపెట్: ఏమీ లేదు. ఇవ్వాళ గంగరాజుగారని చాలా గొప్ప డిస్ట్రిబ్యూటరు ఒకాయన మన పిక్చరుకు ఫైనాన్సు చెయ్యడానికి వస్తు న్నారు. ఆ సమయంలో మీరుకూడా వుంటే బాగుంటుందని కబురు చేశాను. యేదయినా ఎంగేజిమెంట్ వుందా ?

రసిక : ప్రస్తుతం ఏమీ లేదు.

ట్రంపెట్ : యేదో తలా ఒక చెయ్యి వెయ్యక పోతె మన ప్రొడ్యూసరు కదలేరు.

రసిక : ఓ దానికేం! తప్పక సాయపడతాను. మనం ప్రొడ్యూసర్లకు సాయపడకపోతే కళాసేవ ఎలా చెయ్యగలం? (లక్ష్మయ్య వైపు తిరిగి) నమ స్కారమండీ !

లక్ష్మ : నమస్కారం ! కూర్చోండి.

(రసికరంజని కూర్చుంటుంది).

ట్రంపెట్ : వారు వచ్చే టైమయింది. కవిగారు యింకా రాలేదు. మీరూ ఆలస్యంగానే వచ్చారు. ప్రొడ్యూసరు గారిని చూడ్డామంటే దిగులుపడి కూర్చున్నారు. అంతా ఇలా ఇండి యన్ మెంటాలిటీతో, ఇండియన్ పంక్చ్యు యాలిటీలో వుంటే ఎలా జరుగుతుంది ? హాలీవుడ్‌లోనేను హార్స్‌పిక్చరుకు అసిస్టెంట్‌గా పనిచేసినప్పుడు యెంత డిసిప్లిన్‌గా నడిచే వాళ్ళమంటారు. అంతా కంట్రాక్టు వ్యవహారంగా వుంది. ఏమంటావు తాతా!

తాత : అవును బాబూ ! అంతా కంట్రాక్టు వ్యవహా రంగా వుంది. (అంతా నవ్వుతారు)

తాత : ఎందుకు బాబూ నవ్వుతారూ ? వారు తిరగలేదు.




బ్యాంకు దివాళా తీసిందిగా. ఎవరిదగ్గరైనా అప్పు తీసుకో వచ్చుని ఆనందం

(ప్రవేశము : మాజీ శ్రీ)

మాజీ శ్రీ : నిర్మాతలకు, దర్శక మహాశయులకు అభివాదములు. నేడు మనకు శుభదినంబని యెంచుచుంటిమి. (సోఫాలో కూర్చుంటాడు.)

ట్రంపెట్ : అవునవును. గంగరాజుగారు ది గ్రేట్ ఒన్ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఆంధ్ర మన పిక్చరుకు ఫైనాన్సుచేయుడానికివస్తున్నారు.

లక్ష్మ : ఫైనాన్సు చేయుడానికి కాదు, చూడడానికి.

మాజీశ్రీ : మున్మెందుగా చూచుట, తదనంతరం బొసంగుట ఎటులైన నేమాయే!

ట్రంపెట్: నిన్న తమరు వూర్లో లేరని విన్నాము.

మాజీశ్రీ : బహు లెస్సగా వచించితిరి. మొన్న సంధ్యా సమయంబున పయనమై, బొంబాయి నగరంబునకున్ జని, అచట సృష్టింప బడుతున్న లాటిన్ చిత్రంబునకున్, తేట తెలుగు మాటలు కూర్చినే నీవుదయాత్పూర్వమే బయలువెడలి, యీనగరంబున కరుగుదెంచి, గృహప్రవేశం బొనరించునంతలో శుభదీయ శుభలేఖ మదీయ నయనములకుం గోచరించె. అంత మదీయ మానసంబును కడలి కెరటాల పగిది, ఆనందముప్పొంగె, ఆహో! మన నిర్మాత లక్ష్మయ్య గారికి శుభ సమయం బాసన్నమయ్యెగదా అని తక్షణమే పయనమించి, హెరాల్డ్ కాఫీ ఆలయంబున దాత లక్ష్మయ్యగారి నామంబున నాత్మారాముకు రెండిడ్లెనలతో, మూడు పెసరదోసె ఎలయంబులతోనై వేద్యంబిడి,కాఫీ నాచమించి ధూమపానంబులతో సంతృప్తి చెందుతూ, నిచటకు వాలితిని.

రసిక : మీరు నిజంగా వాచస్పతులేనండీ ' మామూలుగా మాట్లాడడంలోకూడా యెంత కవితా ధోరణి!

మాజీశ్రీ : అదేమట్లు వాక్కుచ్చితివి తన్వంగీ! ఎరుగవే మనం వాచస్పతులకే వాక్కులమని ? అదియునుంగాక, మనకక్షరాభ్యాసంబే కంద పద్యంబుతో.

ట్రంపెట్ . మరి మీ వాక్చతురత అంతా గంగరాజుగారి దగ్గర ప్రకటించి, కిక్కురుమన కుండా మొదటి ఇన్స్టాల్మెంటు యిచ్చేలాగున చూడాలి.

మాజీ శ్రీ . ఏమంటిరి ? మా రచించిన ఆ శృంగార ఘట్టంబు నందలి పదజాలంబు చూచిన తన్మయులగారే ! అటుల కాని యెడల ఎరి గా రవం జేల కాల్చనె ? మాచెదరుగా మదీయ ప్రతాపం ..

(బయట కారు హారన్ వినపడు తోంది)

ట్రంపెట్. వారు వచ్చేసారు. రండి తీసుకువద్దాం.

(అందరూ వెళ్ళి గంగరాజుగారితో ప్రవేశిస్తారు)

మాజీశ్రీ స్వాగతము, సుస్వాగతము!! యాంధ్ర చలనచిత్ర వితరణులకు స్వాగతము! తమ ఆగమనంబున మా కార్యాలయంబు పావనమయ్యె. తమ దర్శనంబున మా నిర్మాత లక్ష్మయ్యగారిని ముసురుకున్న తిమిర పుంజములు దూది పింజలుగా విడిపోవు సుగాక! తమ చల్లనిచూపు వ్యాఘ్రచర్మంబుకాగ, తమ హాస్యము పాలయిన సుందర గీతములు త్రిశూలంబులు కాగ, తమ నొసటి కుంకుమ త్రినేత్రంబు కాగ, తమ కారు నందీశ్వరుడుకాగ, ఆ పరమ శివుడే అవతరించినట్లాయె.

(రసికరంజని వయ్యారంగా నవ్వింది. గంగరాజుగారి కళ్ళు, ఒక్కసారి అటువైపు తిరిగాయి.)

గం ఏమిటిదంతా . నే మీ ఉపన్యాసం వినడానికి రాలేదు. అధ్యక్షపదవి నలంకరించడానికి రాలేదు. ఏదో వ్యాపార నిమిత్తం వచ్చాను. అందుకు ఈ హడావుడి అంతా ఎందుకు ?

మాజీశ్రీ . అదేటిమాట ! భగవద్దర్శనంబునకున్ జనినా, భగవంతుడరుగుదెంచినా, పూల సమర్పణ జరుగవలయునని ఆర్యోక్తి. సాధ్యమైనంతా మరుగుదెంచిన యథావిధిగా అతిథి సత్కారంబుకు జరుగవలయును.

ట్రంపెట్ . వీరు మా కవిగారు. వాక్చాచస్పతి గారు. హిందీ, ఇంగ్లీష్, లాటిన్ పిక్చర్లకు చాలా పిక్చర్లకు తెలుగు కవిగా పని చేశారు. ఎప్పుడూ విమానంలోనే ప్రయాణం చేస్తూ వుంటారు.

గంగ : తెలుస్తూనే వుంది.

ట్రంపెట్ : వీరు మా ప్రొడ్యూసరు లక్ష్మయ్య గారు.

గంగ . నమస్కారమండీ !

లక్ష్మ : నమస్కారం

రసిక : అదేమిటలా నిల్చునే మాట్లాడుతున్నారు కూర్చోండి.(అందరూ కూర్చుంటారు. రసికరంజని గంగరాజుగారి ప్రక్కన కూర్చొంటుంది గంగరాజుగారు జరిగి కూర్చుంటారు).

ట్రంపెట్ - తాతా! ఆ కట్లెట్లు, మినపట్లు కాఫీలు త్వరగా తెచ్చి సర్వ్ చెయ్యి.

(తాత ప్రవేశిస్తాడు)

గంగ . ఇదేమిటి యస్. మాస్టర్ ఇక్కడున్నాడే

యేమి తాతా ! చివరి రోజులలో ఇక్కడకు చేరావా ?

తాత : అలాగేనండీ !

ట్రంపెట్ : తాత మీకు తెలుసునాండీ ?

గంగ : తాతను తెలియని ఫిలిం కంపెనీవారున్నారాండీ !

ట్రంపెట్ : తాతా! త్వరగా పదార్థాలన్నీ తీసుకు వచ్చి సర్వ్ చెయ్యి.

గంగ : క్షమించాలి. నేనేమీ అలాంటివి తీసుకోను. నన్ను మొహమాట పెట్టకండి. నాకు కాఫీ అనలే అలవాటు లేదు.

రసిక : నే నిస్తాను. ఒక కూల్ డ్రింకయినా తీసుకోండి.

గంగ : క్షమించాలి. నేను కొంచెం పాతకాలం మనిషిని. నా కలాంటివేమీ అవసరం లేదు. మీరంతా పుచ్చుకోండి. అసలు విషయం రెండు మాటలు మాట్లాడితే ఆవతలకు వెడతాను.

తాత : వారు ఎప్పుడూ అంతేనండీ;తీసినంతవరకు చిత్రం చూపించండి చాలు.

ట్రంపెట్ : తాతా! ఏమిటి నువ్వుకూడా మాట్లాడుతున్నావే ? ఇదే హాలీవుడ్‌లో అయినట్లయితే, ఈ పాటికి నీ మీద చర్య తీసుకుని వుండేవాళ్ళు.

గంగ :నా విషయమంతా తాతకు బాగా తెలుసు. అందుచేత అలా అన్నాడు లెండి. మీరు హాలీవుడ్‌లో వుండి వచ్చారా?

ట్రంపెట్ : ఎస్. నేను హార్స్ అనే పిక్చర్‌లో మిస్టర్ హూప్ అనే డైరెక్టరు దగ్గర అసిస్టెంటుగా పనిచేశాను. అందుచేత యీ పిక్చరును అంతా హాలీవుడ్ మోడల్‌లో తయారు చేస్తున్నాను.

గంగ : చిత్రం .

ట్రంపెట్ : రండి! రషెస్ చూపిస్తాం .

గంగ : చూసే వచ్చాను లెండి.

ట్రంపెట్ : ఆ ! చూచారా ! అది ఎలా !

గంగ : యిక్కడ మనకు తెలియని వాళ్ళెవరున్నారు ? ఆ స్టూడియోకు వెళ్ళితే అవీ, ఇవీ చూపిస్తూ, ఇవి ఆల్‌హంబ్రా అనే పిక్చర్ రష్యస్ అని చూపించారు. ఆ అమ్మాయిచేత సర్కస్ చేయించారే అది చాలా బాగుందండీ !

ట్రంపెట్ : (నవ్వుతూ) అది సర్కస్ కాదండీ ! అది హాలీవుడ్ మోడల్‌లో డాన్సు. అందరూ వాయిద్యాలు వినపడేలాగునచేసి,డాన్సుమాత్రం చూపించి, మీకేటివారెవరైనా అడిగితే, మా పిక్చరులో యీ బై వాయిద్యాలు ఉపయోగించామని కోతలు కోస్తారు. అలా కాకుండా మనం వాయిద్యాలతో సహా చూపించాం. ఇది మా న్యూ ఐడియా. ఎలా వుందంటారు?

గం: చాలా బాగుంది.

ట్రం: ఈవిధంగా మనం చలనచిత్ర పరిశ్రమలో ప్రతి అంగుళంలోనూ, ఒరిజినల్ ఐడియాస్‌తో అంతా హాలీవుడ్ మోడల్‌లో ఒక నూతనాధ్యాయం మొదలు పెట్టాము.

గం. హాలీవుడ్‌మోడల్‌లో తమరు ఇవ్వాళ మొదలు పెట్టడమేమిటండి. మన మనుసరిస్తున్న సాంప్రదాయమంతా అదేగా.

ట్రం: నిజంగా మాట్లాడితే మనవాళ్లకు పిక్చరు సంగతి యేమి తెలుసునండీ. వాళ్ళ విజ్ఞానమెక్కడ? వాళ్ళెక్కడ? మనదంతా నాటు సరుకు. ఆ గార్డనుసీనులో ఆ హీరోయిన్‌ను ఆ హీరో యెంత చక్కగా హేండిల్ చేశాడంటారు. అది అమెరికాలో హార్స్ పిక్చరును డైరెక్టరు హూప్ ట్రాప్‌లో పెట్టినపుడు మనం అసిస్టెంటుగా వుండి గమనించాం. మళ్ళీ దాన్ని యెవరూ కాపీ కొట్టకముందే ఒరిజినల్‌గా పెట్టేశాం.

గం: ఏమో! అలాగా! నేను ఆ సన్నివేశం చూచి, నిజంగా ఆ అమ్మాయిని ఆ హీరో చంపడానికి, ఆ తోటలో, ఆ పొదమాటుకు తీసుకపోతున్నాడనుకొన్నాను. ఆ బ్యాక్‌గ్రౌండు మ్యూజిక్ కూడా నిజంగా పైనబడి కొడుతున్నట్లే వుంది.

ట్రం: అన్ని వాయిద్యాలతో ఆడియన్సుకు ఆవేశమెక్కించి కూర్చున్న కుర్చీలలో అమాంతంగా డ్యాన్సు చేయించకపోతే మరి మన తెలివి తేటలేమున్నాయండీ.

మా: యేతత్సన్నివేశంబున అస్మదీయ రచనా కౌశలంబును గమనించితిరే !

గం: అంత అవకాశము లేకపోయింది. ఎందుకో ఆదృశ్యం చూస్తుంటే నాకు గుండెలు జారిపోయి దిగాలబడి చూస్తూ కూర్చున్నాను.

ట్రం: చూచారా ప్రొడ్యూసరుగారూ. మన పిక్చరు వారికి నచ్చుతుందో లేదోనంటిరే. ఇప్పుడు వారన్నమాట కేమి చెబుతారు.

ల: చెప్పేందుకేముందిలెండి. అంతా కానివ్వండి తరువాత మాట్లాడుకొందాం.

మా: అయిన నేనా ఘట్టంబున లిఖించిన రచన నొక్కింత యాకర్ణింపుడు. ఏదీ దర్శకోత్తమా! ఆ ఘట్టంబు నాకింత చలనచిత్ర విస్మరణలకు స్ఫురణకు తెండు.

ట్రం: మీకా సన్నివేశం జ్ఞాపకం చేస్తాను వినండి. అందులో మన హీరోయిన్ విలాసంగా ఆ తోటలో తిరుగుతుంటే, మన హీరో వెనుకపాటుగా వచ్చి హీరోయిను భ్రమింపజేసి, ఆ పొద చుట్టూతా గిరగిర త్రిప్పి అకస్మాత్తుగా కవుగిలిలోకి చేర్చి, ఆ పొదచాటుకు తీసుకెళ్తాడు. అంతవరకు ఇందాక మీరు విన్న బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌మీద నడుస్తుంది. పొద చాటుకు చేరిన తరువాత డైలాగు ప్రారంభమవుతుంది. ఇక మీ డైలాగులు వినిపించండి కవి గారూ.

మా: వినుండు. ఇచ్చట నొక్కమాట వక్కాణింపవలె. మనం సహజంబుగ వ్రాయుచున్నదంతయూ గ్రాంధికమే కాని దురదృష్టవశంబున రోజులు మారి యెల్లడలను వాడుక భాష కావలయునని ఘోషించుచుండుట

ఈ తత్ప్రబంధ శృంగారంబును వాడుక భాషలో లిఖింపక తప్పినది కాదు. ఆహా! ఆ ఘట్టంబునే కావ్యభాషయందు వ్రాయమని యుండిన అపుడు గమనించి యుండెడివారు మన శిల్పమును. కాని యిపుడున్ లోటేమియున్ రానీయనేలేదు.

గం: ఉపోద్ఘాతమయింది కదండి. తరువాత అధ్యాయము ఆరంభించండి.

మా: చిత్తం. అవ్విధంబున వెంటాడబడిన నాయకిని మన నాయకుడు కవుగిట బంధించును. అంతేనా దర్శక మహాశయా!

ట్రం: అంతే. అవ్విధంబున ప్రారంభింప బడిన శృంగార ఘట్టంబున, మన నాయకి, "ఎవరు నీవు. నన్నెందుకలా పట్టుకుంటున్నావు. వదలు, నీకు బుద్ధి లేదా" అనును. వాని మాటలు విరజాజుల వలె విరజిమ్ముతు. అంత మన నాయకుడు, "నేనా జాణా! నేను నీ హాలీవుడ్ హీరోను. నేనెవరో తెలియలేదా! నేను నీ కాళ్ళ క్రింద దుమ్మును, నీ కాళ్ళ హైహీల్సు బూటును, నీ పమిటకొంగ అంచును, నీ తలలో రిబ్బనును" అంటాడు ఎలా వున్నాయి మన ఉపమానాలు?

గం: బాగున్నాయి.

మా: అంత నాయకుడు నాయకిని యింకను కౌగిట బిగించును.

ట్రం: అక్కడ సెక్సుపీలు యెంత అందంగా వుందంటారు.

గం: నూదిమోపేసందు లేకుండా వుంది.

ట్రం: దటీస్ ఇట్, సెక్సుపీలు యెప్పుడెలా ఇంట్రడ్యూస్ చెయ్యాలన్న విషయం మీద రెండు సంవత్సరాలు రిసెర్చి చేసి డిప్లమో పొందాను. మనవాళ్లకు అసలు సెక్సుపీలంటే యేమిటో తెలియదు.

గం: నిజం. నిజం. తెలియదు.

మా: అంత నాయకి "వదలు. నన్ను వదలు పశువా! నీకు బుద్ధిలేదు. ఛీ! వదలకపోతే నీకు పాదరక్ష ప్రయోగమవుతుంది జాగ్రత్త" అని ప్రణయకోపం ప్రకటిస్తూ పెనుగులాడును. అంతలో దర్శక మహాశయా! తదుపరి లేమగును.

ట్రం: సడన్‌గా బ్యాక్‌గ్రౌండు మ్యూజిక్కు ప్రారంభమై నాయకుడు గేయం పాడతాడు. బ్యాక్‌గ్రౌండు మ్యూజిక్కును మన మ్యూజికల్ డైరెక్టరుగారు, బ్రహ్మాండంగా సెట్ చేశారు. వారు మొన్నటిదాకా ది వెస్టరన్ గ్రాండు సర్కసులో బ్యాండు మాస్టరుగ పనిచేసినవారు. అందుచేత పక్కా పాశ్చాత్య పద్ధతులమీద సెట్ చేశారు. అసలు ఆరంభం కావడమే (తేలకళ్లుబెట్టి, వణకుతున్న కంఠంతో, (వేళ్లాడిస్తూ)

తారార రారపం! తరరంపం! తరరంపం.

తరరం! తరరం! తరరం! తరరంపం రం.

అని బ్యాక్‌గ్రౌండుమ్యూజిక్కయిన తరువాత

కవిగారి గేయం ప్రారంభమవుతుంది. గేయం వినిపించండి కవిగారూ.

మా: (రాగంతో)

నా మనసే సముద్రమైతే నీవే నావవు
నేనే చంద్రుని అయితే నీవే చకోరానివి
నేనే జాకెట్టయితే నీవే ధారిణివి,
నేనే గుర్రం అయితే నీవే బండివి.

ఇత్తెరంగున ప్రాచీన ప్రబంధ శృంగారం మొదలు ఆధునిక అభ్యుదయ ప్రేమ గీతికల వరకు భావాలను జోడించి గేయం వ్రాసితిని. దీనినిబట్టి ...

గం: తమకు ప్రాచీన సాంప్రదాయ కవిత్వం మొదలు ఆధునిక అభ్యుదయకవిత్వం వరకూ నిరాఘాటంగా తెలుసునూ అది మాకు అర్థమవుతున్నది. బాగుంది.

ట్రం: (పాశ్చాత్య పోజుతో, నవ్వుతూ) ఈవిధంగా శక్తివంచన లేకుండా, అంతా హాలీవుడ్ మోడల్సులో, యిరవయి పాటలతో, పాతిక డ్యాన్సులతో, అమోహమయిన బాక్సాఫీసు పిక్చరును తయారు చెయ్యాలని నిరంతరం కృషి చేస్తున్నాను. డెఫనెట్‌గా బాక్సాఫీసు పగలక మానదు.

గం: బాగుంది.

ర: (వొయ్యారంగా) కొంచెం కాఫీ తీసుకొంటారా! అలసిపోయినట్లున్నారు విసరనా!

గం: వద్దు వద్దు. మంచినీళ్లు త్రాగడానికి కూడా మనసు రావడంలేదు.

ర: పోనీ ఆ ప్రక్కరూములో కొంచెం రెస్టు తీసుకోండి. నేనూ అక్కడే ఉండి వుపచారం చేస్తాను.

గం: అబ్బే! నాకు రెస్టెందుకండీ. పాపం. చెప్పి చెప్పి వారంతా అలసిపోయినారు. వారిని కాఫీ తీసుకోమనండి. మీరు తీసుకోండి.

(అందరూ కాఫీ త్రాగుతారు.)

గం: అయితే ఇంతకూ కథేమిటన్నారు.

(అంతా గొల్లుమని నవ్వుతారు.)

గం: (ఆశ్చర్యంగా) ఎందుకలా నవ్వుతారు?

ట్రం: యేమీ లేదు. తమబోటి పెద్దలు మాబోటివారితో వేళాకోళమాడుతుంటే నవ్వు వచ్చింది. అంతే.

గం: నాకేమి అర్థం కావడంలేదు. సరీగా చెప్పండి.

ట్రం: మన పేరు స్క్రీన్‌మీద పడలేదు కాని మనకూ యాభై పిక్చర్ల అనుభవముందండీ. అందుచేత తమరు కొట్టే స్టంట్లు మనకూ అర్థమవుతాయిలెండి.

గం: అంటే.

ట్రం: అంటేనా. చెప్తా వినండి. ఒరేయ్! అబ్బాయిలూ! పురాణయుగంలోలాగ ఒక కథ పట్టుకొని దానికి సరియయిన నటీనటులు దొరకక, దొరికితే వాళ్లకు పేరు లేక, యాక్టు చెయ్యడం చేతగాక, డబ్బు వేస్టుచేసి, అవస్తపడకండా, పాతిక డ్యాన్సులతో మందంగా సెక్సపీలుతో, మంచిపేరున్న నటీనటవర్గంచేత యాక్టు చేయించి, ఆ సన్నివేశాలకు కథ తొడగండని. అంతేనా! నేను తమకు ప్రథమంగానే మనవి చేశాను. నేను సినిమా పరిశ్రమను గురించి అమెరికాలోనూ ఇంగ్లండులోనూ రిసెర్చిచేసినవాడినని. అందుచేత నాకు కూడా కొంతవరకు యెలా తీయాలో యెలా బాక్సాఫీసు బ్రద్దలు కొట్టాలో తెలుసు. ఇంక యే సన్నివేశాలకు కథ తొడిగే విషయమంటారా అచ్చం అమెరికన్ జాకెట్టులాగ తొడిగేయగలరు మా కవిగారు. కథను గురించి ఆలోచించడం ఔట్ ఆవ్ డేట్ అని మాకూ తెలుసులెండి సార్. లక్షా యాభైవేలు యిప్పటికి ఖర్చుపెట్టాము. ఆమాత్రం అనుభవం సంపాయించలేక పోయినా మంటారా! యేమంటారు లక్ష్మయ్యగారూ.

(లక్ష్మయ్య తప్ప అందరూ నవ్వుతారు.)

గం: బాగుంది.

ట్రం: దట్‌సిట్.

గం: ఇంక నాకు టైమయింది. పది నిమిషాలు నన్ను ప్రొడ్యూసరుగారితో వదిలితే బిజినెస్ విషయాలు మాట్లాడి యెలా చెయ్యాలో అలా చేస్తాను. యేమనుకోరనుకొంటాను.

ట్రం: దానికే! మాట్లాడుకోవలసిందేగా.

(రసికరంజని తప్ప అంతా వెళ్తారు.)

గం: దయయుంచి మీరు కూడా.

ర:—(ఆశ్చర్యంగా) నేను కూడావా నన్ను అందరూ వుండమంటూరే.

గం:— నేను అందరివంటివాణ్ణి కాదులెండి.

ర:— దానికేమిలెండి. నమస్కారం. వస్తాను.

గం:— ప్రొడ్యూసరుగారూ ఇలా దగ్గరకు దయచేస్తారా.

ర:—(లక్ష్మయ్య దగ్గరకు వచ్చి కూర్చుంటాడు.)

ల:— ఎలా వుంటుందంటారు మా పిక్చరు?

గం:— అసలు మినహా అంతా బాగుంటుంది.

ల:— అంటే.

గం:— అది తరువాత చెబుతాను. మీరు యేమీ అనుకోకుండా కొన్ని ప్రశ్నలడుగుతాను జవాబులు చెప్పండి.

ల:— (దిగులుగా) చిత్తం.

గం:— తమదేవూరు?

ల:— కంబలూరు తాలూకా చింతలగుంట సివారూ చిట్టడతండీ.

గం:— అంత మారుమూల గ్రామం నుంచి ఇక్కడకు సినిమా కంపెనీ పెడదామనే వచ్చారా.

ల:— లేదండి. భూ సంస్కరణ బిల్లులో భూమంతా పోతుందని రొక్కం చేసుకొన్నాం. యేదో ఒక వ్యాపారం చేసుకొందామని, ఇక్కడకు వచ్చి ఒక హొటలులో బసచేసి వుంటె అక్కడ ట్రంపెంట్ రావుగారూ, రసిక రంజనీ కలిసారు. వారు చూపించిన మార్గమిది. అప్పడినుంచి ఇప్పటివరకూ దేవేంద్ర వైభవంగా జరిగిపోయింది. తమరు మొదటి రీలు కాగానే వచ్చేస్తారని ట్రంపెట్ రావుగారు శలవిచ్చారు. కాని యెంతకూ రాకపోవడంచేత డబ్బంతా అయిపోయింది. ఇంతట్లో మీరు రాకపోతే చాలా ఇబ్బంది పడివుండేవాళ్లం.

గం:— ఈ వ్యాపారంలో మీకిదివరకేమయినా అనుభవముందా.

ల:— శ్రీరామ! మావూరులో సినిమా హాలు కూడా లేదు. మన అసలు మినహా అంతా బాగుందన్నారే దాని కర్థమేమిటండి?

గం:— అసలంటే కథ. వడ్డీ అంటే మనం ఇప్పుడు చూచిన హడావుడి అంతానూ.

ల:— అయితే గంగరాజుగారూ సినిమాకు కథ అంత ముఖ్యమండి. మరి ట్రంపెట్‌రావుగారు. అసలు కథ యెందుకూ, పాడించే పాటలమీద, తారల పేరులమీద ఆధారపడి కనకవర్షం కురిపిస్తానంటూరే.

గం: ఒక మా ట్రంపెట్‌రావుగారేమిటి ప్రస్తుతం చలన చిత్ర పరిశ్రమలో వుండే ప్రతిమనిషీ అలాగే అంటారు. యేవొకరిద్దరో తప్ప. డైరెక్టరు తన పేరు తెరమీద కనబడితే కనకవర్షం కురుస్తుందంటాడు. కెమెరామేన్ తన పొట్లు చూచి డబ్బిచ్చి పోతారంటాడు. మ్యూజిక్ డైరెక్టరు తన మ్యూజిక్‌తో ఇనపపెట్టెలు కరిగేపోతాయంటాడు. కాని వీరందరి ప్రతాపాలు కథ అనేది ఒకటుంటేననే విషయం వీరికి స్వప్నావస్తలో కూడా జ్ఞాపకముండదు.

ల:— అలాగా బాబుగారూ! అసలా విషయమే నాకు తెలియదండీ.

గం:— తెలియకపోవడం అలా ఉంచి చేతినిండా డబ్బు వున్న పరిస్థితులలో, నాబోటి పాతకాలపు మనిషి ముందు వీరందరిని బయటకు పంపించి, మంచి కథకుడిచేత ఒక కథ రాయించండి, తరువాత చూచుకొందాము, అని చెప్పినా కూడా బుర్రకెక్కరు.

ల:— అదేమి మాటలెండి. తమబోటి పెద్దలు చెబితే కాదంటామా.

గం:— ఇలాంటి పైపై మాటలు నాకు చెప్పకండి. అసలు మీవాళ్లంతా మీరు ఈవ్యాపారం చేయడానికిఅనుమతించారూ. నిజం చెప్పండి.

(లక్ష్మయ్య ఆదరిపడతాడు).

ఎందుకలా తెల్లబోయిచూస్తారు. జోతిష్యుడు చెప్పినట్లు, మీ అంతర్య మంతా చెప్పేస్తున్నాననా నేను చూచినంతటిలో, మాబోటి ఉడుకు రక్తంగల యువకులు తప్ప, వ్యాపార దృష్టితో కాని, ధనార్జన చేద్దామని కాని, ఈ రంగంలోకి వచ్చేవారే లేరు. మీ వ్యామోహాలలో, మీ సరదాలలో, లక్షలాది కళాకారులకు జీవనోపాధి కాగలిగిన యీ చలన చిత్ర పరిశ్రమను నాశనం చేసి నవ్వమయిన పెట్టుబడిదారుడు పారిపోయేలాగు చేస్తున్నారు. యేకొంచమయినా ఆలోచించగలి ఒకరిద్దరో వున్నా, వారి ఆలోచనా శక్తిని నశింప

చేసి తమకు బానిసగా చేసుకొంటారు. ఈ చుట్టూ చేరిన బృందం.

ల:— చిత్తం. ముందు కథ విషయం ఆలోచించమని ట్రంపెట్‌రావుగారితో చెప్తాను.

గం:— చేతులు కాలిన వెనక ఆకులు పట్టుకొన్నట్లు ఇప్పుడింకా చెప్పేదేముంది లెండి. మీతోటి వాళ్లను చూస్తుంటే నాకు జాలి వేస్తుంది. సినిమాకు కథ రాయడం అంత సులభమయిన పనికాదు. అందుకు ప్రత్యేకమయిన అనుభవం కావాలి. అది లేకనే డ్యాన్సులకు, సెక్సపీలుకు, దెబ్బలాటలకు, తారల పేర్లకు యేదో కథ తొడిగి, మెరిపించి, డబ్బు గుంజాలని అహర్నిశలు ప్రొడ్యూసర్లు ప్రయత్నిస్తున్నారు. చూడండి కావ్యం రాయదలుచుకుంటే కావ్య లక్షణాలు బాగా చదువుకుంటే ప్రయత్నించవచ్చు. పద్యాలల్లదలుచుకుంటే పద్య లక్షణాలు చదువుకుంటే వ్రాయవచ్చు. కాని సినిమాకు కథరాయగాలంటే, ప్రజాభిరుచులను గ్రహించ కలిగివుండి, స్వతహాః నటుడై, నాటక రచనలో ఆరితేరిన మేధావి కావాలి. ప్రొడ్యూసర్లు అలాంటి వాళ్లను దేశంలో వెదకి తీసుకొచ్చి కథలు వ్రాయించుకోవాలి. అలా వెదకకపోనా, అలాంటి వాళ్లెవరైనా వస్తే ఈ చుట్టూవున్న బృందం దగ్గరకు చేరనీయరు. ఒకవేళ యే ప్రొడ్యూసరయినా, డైరక్టరయినా అలా వచ్చిన కథకుడి కథవింటే, అది కాపీకొట్టి, అందులో కొంత మరచిపోయి, మరచిపోయిన చోట్లలో డ్యాన్సులు, రొమాన్సులు తగిలించి, అది మానెత్తిన రుద్దాలని ప్రయత్నిస్తారు. ఇలాంటి పరిస్థితులలో యే ప్రొడ్యూసరూ బాగుపడడు. అందుచేత యింటికి వెళ్లి, మరో మార్గం చూచుకోండి బాగుంటుంది. మరేమీ అనుకోకండి. శలవు వస్తాను.

(వెళ్లబోతాడు.)

ల:— మరి ఫస్టు ఇన్‌స్టాల్‌మెంటు యెప్పుడు పంపిస్తారు.

గం:— ఇన్‌స్టాల్‌మెంట్లుగా యెందుకు నేను ఇవ్వదలుచుకొన్న సలహా హోల్‌సేల్‌గానే యిచ్చాను. కదూ.

ల:— అదికాదు డబ్బు విషయం.

గం:— డబ్బా! ఇలాంటి తైతక్కలు భాగవతాలకు డబ్బుపెడితే తరువాతమేముతైతక్కలాడాలి. తమకి ఇంతకీ మునుపే మనవి చేశానుకదూ మరేదయినా వృత్తి చూచుకోడం మంచిదని.

ల:—(నివ్వెరబోయి) ఆ! ఏమంటున్నారు. మీరలా సెలవిస్తే బ్రతుకగలనా ఆస్తంతా అమ్ముకున్నాను. మా వాళ్లకు ముఖం చూపించలేను. ఈ ఆపదలోనుంచి మీరే యెలాగైనా బయటపడేయాలి. ఇవి చేతులు కావు కాళ్లు

(చేతులు పట్టుకుంటాడు.)

గం:— పాపం మిమ్మల్ని చూస్తే నాకు జాలి



శివపార్వతులు —దాకినేడి వెకంటచలం బాబుజ

వేస్తున్నది. కాని యేమి చేయను. అక్షలతో కూడిన వ్యవహారమాయె!

ల:— ఇక సెంటు భూమికూడా లేదు. యేదో మార్గం మీరే చూపించాలి.

గం:— అలా అయితే నాకో ఆలోచన తడుతున్నది. అలా చేయండి. ఇపుడు భూదాన యజ్ఞము జరుగుతున్నది. అందులో అప్లికేషను పెట్టండి. యేదో కొంత జీవనం లభించవచ్చు. శలవు.

(వెళ్తాడు.)

(లక్ష్మయ్య నిరాశతో వణకిపోతూ సోఫాలో కూలపడతాడు.)

గం:— (ప్రవేసించి) యేమిటి బాబుగారూ యెందుకలా వణకిపోతున్నారు. యేమయింది

ల:— యేమికావాలో అది అయింది. పూర్వజన్మ జ్ఞాపక మొచ్చింది. జ్ఞానోదయమయింది.

తా:— అయితే ఇంకేం. కావాలిసిందేదో అయింది కదా మరి సంతోషం పట్టలేక జ్వరం వచ్చిందా.

(ట్రంపెట్‌రావూ వాక్‌వాచస్పతి, రసికరంజని ప్రవేసిస్తారు.)

తా:— తప్పెటరావుగారూ పని అయిందట.

ట్రం:— దట్సుగుడ్ నేను చెప్పలేదండీ తప్పక పని అవుతుందని.

తా:— విజయీభవ మనం పయన మించిన సమయంబుననే కుడినాసికా పుటనుండి శ్వాసాడినది. అప్పుడే విజయంబని మనంబున గ్రహించితిని.

ల:—(వణకుతూ) ఆఁ ఆఁ

ర:— హల్లో! మై డార్లింగు ఫస్టు ఇన్‌స్టాల్‌మెంటులో నాకు డైమండ్ నెక్లెస్.

ల:— ఆఁ ఆఁ ట్రంపెట్‌రావుగారూ ఇప్పుడు మన మివ్వవలసిన బాకీలు యెంత వుంటుంది.

ట్రం:— ఆ! ఎంతలెండి మొత్తం కలిపితే పాతిక వేలుంటాయేమో.

ల:— తాతా! నాకు జ్వరం జాస్తిగా వచ్చింది. యెందుకో మానాన్నను చూడాలని వుంది. త్వరగా మనం తీసుకొన్న అద్దె మోటారులో నూవూరు చేర్పించు. మళ్లీవచ్చి మాట్లాడుకొందాము.

తా:— అలాగేనండి. (వెళ్తాడు.)

తా:— (తిరిగి వచ్చి) కారు వచ్చిందండి.

ల:— నన్ను పట్టుకో (తాత సహాయంతో లక్ష్మయ్య వెళ్తుంటాడు)

తా:— సుఖంబున బోయి శుభంబున రండి.

ట్రం:— చీరియో!

ర:— టా! టా!

ల:— చీరె! చీరె!

(తెర) (సంపూర్ణం)

